విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 19, డిసెంబర్ -2025 8 పేజీలు

కడప నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం :ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి లు అన్నారు. గురువారం నగరంలోని 14వ డివిజన్‌లో మన కడప - స్వచ్ఛ కడప కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూకడప నగర ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా 'మన కడప - స్వచ్ఛ కడప' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కడప నగరంలోని 14వ డివిజన్, ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ నగర్ లో అధికారులు, నాయకులతో కలిసి వారు "మన కడప - స్వచ్ఛ కడప" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తాచెదారం లేకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కడపను స్వచ్ఛ నగరంగా మార్చేందుకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు దివాకర్, ఉదయ్, ఎలివాస్, ముజ్జు, చిన్న, బుజ్జీ, సుధాకర్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా ఏర్పాటు ఎమ్మెల్యే పాత్ర కీలకం

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లె జిల్లా ఏర్పాటులో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాత్ర కీలకం అని తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులు కొనియాడారు. ఈ మేరకు గురువారం స్థానిక చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ, తొగటవీర క్షత్రియ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీరుగుట్టువారిపల్లిలో చేనేత రంగాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తొగటవీర క్షత్రియులకు వృద్ధాప్యంలో ఆశ్రయం అవసరం చాలా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కావున శ్రీచౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మూడు ఎకరాలు స్థలాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా స్థానిక కదిరి రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అమ్మచెరువుమిట్ట వరకు నీరుగుట్టువారిపల్లితో కలిపి సుమారు లక్ష జనాభా ఉన్నారని, అందులో మరణించిన వారి అంత్యక్రియలకుగాను స్మశాన వాటికను ఏర్పాటు చేస్తూ స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తోగటవీర క్షత్రియ సంఘం విజ్ఞప్తి మేరకు వృద్ధాశ్రమం, స్మశాన వాటిక ఏర్పాటు కు స్థలాలను కేటాయిస్థామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,తొగటవీర క్షత్రియ సంఘం గౌరవాధ్యక్షులు మోడెం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య, ఉప్పు రామచంద్ర, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీలకంత, బండి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు పోరాటం

- ◆కలెక్టరేట్ వద్ద ఆందోళన తోపులాట, ఉద్రిక్తత,
- ◆సిపిఐ శ్రేణులు ప్రధాన గేట్లు తోసుకొని కలెక్టర్ చాంబరు వద్ద బైఠాయింపు
- ◆రాష్ట్రంలో డబల్ ఇంజన్ కాదు ఇది ట్రబుల్ ఇంజన్ సర్కార్
- ◆ప్రైవేటీకరణ పేటెంట్‌కు హక్కుదారుడిగా చంద్రబాబు
- ◆కలెక్టరేట్ వద్ద ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : సామాన్యులకు వైద్య విద్య, వైద్యం దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జివో నెం 590, 107 108లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు ప్రధాన గేట్లు తోసుకొని కలెక్టర్ చాంబరు వద్ద బయటాయిచి ఆందోళన చేశారు, పోలీసులకు, ఉద్యమకారులకు తోపులాటతో ఉద్రిక్తత నెలకొన్నది. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనది అన్నారు. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుంది అని హెచ్చరించారు. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య అన్నారు. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. గత ప్రభుత్వం జివో నెం: 107, 108లు తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా ఆయా మెడికల్ కాలేజీలలో సీట్లను భర్తీ చేయాలని నిర్ణయించింది. జివో నెం: 107, 108 రద్దు చేయాలని వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఉద్యమించాయి. యాజమాన్య కోటా సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ఐ కోటా సీటుకు రూ.20 లక్షలు వసూలు చేస్తున్నారంటూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. కాని అధికారం చేపట్టాక అదే కూటమి పార్టీలు జివోలు 107, 108ను రద్దు చేయకపోగా వైద్య విద్యను పిపిపి విధానంలో పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. పేద ప్రజల వైద్య విద్య హక్కును, సామాజిక న్యాయాన్ని, భవిష్యత్ తరాల అవకాశాలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ కడప జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, వీరశేఖర్, వేణుగోపాల్, విజయలక్ష్మి ,సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, బాదుల్లా, బాల ఓబయ్య, గంగా సురేష్, మద్దిలేటి, వెంకట రాములు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, కే మునయ్య, ఇమ్మానుయేలు, పివి రమణ, రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష

2లో

కందిపప్పు కరువాయే..పప్పన్నం భారమాయే...

- ◆జాడలేని కందిబేడ
- ◆రేషన్‌షాపుల్లో పంపిణీ నై
- ◆వినియోగదారుల్లో నిరాశ
- ◆సంక్రాంతికి వస్తుందన్న ఆశ

విశాలాంధ్ర-తొండూరు: చౌక ధాన్యపు డిపోలలో కందిపప్పు పంపిణీ ఆగిపోవడంతో పేదలు మధ్యతరగతి ప్రజలు సామాన్యులు పప్పన్నం ఎలా అని ఆలోచిస్తున్నారు. నిత్యావసరాల్లో భాగమైన కందిపప్పు ధరలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఒకప్పుడు రేషన్ షాపుల ద్వారా సామాన్యులకు అందుబాటులో ఉండే ఈ కందిపప్పు, కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత పంపిణీ జాబితా నుంచి తొలగించబడింది. దీంతో పేదల నుంచి మధ్యతరగతి వరకు అందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ షాపుల్లో కందిపప్పు కిలో ధర కేవలం రూ.60 మాత్రమే ఉండేది. ఇది లక్షలాది కుటుంబాల ఆహార ఖర్చుల్లో గొప్ప ఉపశమనం కలిగించే అంశం. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో అదే కందిపప్పు కిలో ధర రూ.130కి చేరి రెట్టింపు బాదరబందీ సృష్టిస్తోంది. వంట ఇంట్లో పప్పన్నం పెట్టాలంటే కళ్లెం వేసుకున్న ఖర్చులపై గగనం చాటుతున్నట్లు కుటుంబాలు వాపోతున్నాయి. ప్రతి రోజు పప్పు అవసరమైయ్యే చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలు మరింత కష్టాల్లో పడుతున్నాయి. వినియోగదారులే కాక చిన్న వ్యాపారులు కూడా పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్నారు. జీవనావసర వస్తువుల ధరలు ఏకాక పెరుగుతున్న సమయంలో కందిపప్పు ధరల పెరుగుదల పేదలపై పెద్ద భారం పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. పాత విధానాన్ని పునరుద్ధరించి, రేషన్ షాపుల్లో కందిపప్పు పంపిణీని తిరిగి ప్రారంభించాలి. కొమ్ముల మీదికి ఎగిరిపోయిన ధరలు సామాన్యుల జీవితాల్లో దెబ్బ తీస్తున్నాయి. కనీసం నిత్యావసరాల్లో కీలకమైన పప్పు ధరను నియంత్రించాలి" అని కోరుతున్నారు. ప్రజల ఈ విజ్ఞప్తికి ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తుంది? కందిపప్పును మళ్లీ అందుబాటు ధరకు తీసుకువస్తుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కోసం ప్రతి రేషన్ కార్డు దారుడు ఎదురు చూస్తున్నాడు.

పింఛన్ సొమ్ములో ఇంటి పన్నులు వసూలు చేసిన కార్యదర్శి

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: పింఛన్ సొమ్ములో పన్నులు వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదులు రావడంతో డిఎల్‌పిఓ విచారణ చేపట్టారు. పెద్ద తిప్ప సముద్రం మండలం కాట్నగల్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఈనెల 1వ తేదీన కాట్నకల్ గ్రామం మద్దిరెడ్డిపల్లిలోని గ్రామంలో పింఛన్దారులకు పింఛన్లు పంపిణీ చేశాడు. అయితే పింఛన్దారులు చెల్లించాల్సిన ఇంటి పన్నులు ఇతర పన్నులు కలుపుకొని పింఛన్ సొమ్ములో పట్టుకుని మిగిలిన నగదును పింఛన్దారులకు అందజేశాడు. సుమారు పదుల సంఖ్యలో లబ్ధిదారు నుండి పన్నులు వసూలు చేశాడు. వసూలు చేసిన సమయంలో పన్నులు తీసుకున్నట్టుగా మాన్యువల్ పద్ధతిలో రసీదులు అందజేశాడు. ఈ విషయంలో పత్రికల్లో వార్తలు రావడంతో డిఎల్‌పిఓ నాగరాజు స్పందించారు. మండల అభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి ఇరువురు కాట్నగల్లు పంచాయతీ సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మద్దిరెడ్డిపల్లిలోని పింఛన్దారులను పన్నులు వసూలు పై విచారించారు. కార్యదర్శి ఇంటి పన్నులు ఇతర పన్నులు సొమ్మును మినహాయించి మిగిలిన సొమ్మును లబ్ధిదారులకు ఇచ్చినట్టు డి ఎల్ పి ఓ కు చెప్పారు. ఇంటి పన్నులు వసూలు చేసినప్పుడు మాన్యువల్ పద్ధతి కాకుండా స్వర్ణ పంచాయతీ యాప్‌లో పన్నులు వసూలు చేయాలని ఆదేశాలు ఉన్న పాత పద్ధతిలోనే ఇంటి పనులు వసూలు చేయడంపై కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు పోరాటం

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శులు బి శివతేజ, ఎల్ చంద్ర, బి అరుణ్ కుమార్, సాధకు, రాఘవ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్, శరత్ కుమార్, శివ నాగేంద్ర, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, నారాయణ, పడిగే వెంకటరమణ, విజయమ్మ, టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కోసం గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సైన్స్ దిన దినానికి ఎంతో అభివృద్ధి చెందిందని దేశాభివృద్ధి కోసం గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. గురువారం ఏపీ మోడల్ స్కూల్లో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని దిన్నెపాడు, దేవలంపల్లి, జాండ్రపల్లి, జెడ్పి ఉన్నత బాలుర, బాలికల, లకిరెడ్డిపల్లి ఉర్దూ హైస్కూల్ ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ అంబేద్కర్ గురుకుల పాఠశాల సుమారు 200 పైగా విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్నారు. జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులు గ్రీన్ ఎనర్జీ, కేజీబీవీ విద్యార్థులు షష్టియన్బల్ అగ్రికల్చర్, జాండ్రపల్లి విద్యార్థులు ఎమర్జింగ్ టెక్నాలజీ రిక్రియేషన్ మ్యాథ్స్, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు హెల్త్ అండ్ హైజిన్ ప్రాజెక్టులు తయారు చేశారు. జడ్పీ బాయ్స్ లక్కిరెడ్డిపల్లి విద్యార్థులు వాటర్ మేనేజ్మెంట్ కింద తయారు చేశారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను ఎంఈఓ1 చక్రే నాయక్, ఎంఈవో2 వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్, హెచ్ఎంలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధా సంపత్తిని వెలుగు పరచి గొప్ప శాస్త్రవేత్తలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్, ప్రిన్సిపల్ వరాల రమేష్, వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు శివ శంకర్ రెడ్డి, రాజ శేఖర్, షేక్ దావుద్దీన్, బాలరాజు, సురేష్ బాబు, రవీంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లు అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి

కడప నగరపాలక సంస్థ మేయర్ పాకా సురేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం అభివృద్ధి కార్పొరేటర్లు అధికారుల సమన్వయంతోనే సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ మేయర్ పాక సురేష్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కమిషనర్ మనోజ్ రెడ్డి తో కలిసి మేయర్ కార్పొరేటర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కడప నగరంలో అన్ని డివిజన్ లలో. నేలకొన్న సమస్యలపై అధికారుల దృష్టికి కార్పొరేటర్లు సమస్యలను తీసుకొని వచ్చారు. రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలంటూ మేయర్ సూచించారు. డ్రైనేజీ, రోడ్లు, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించకుండా ఉన్న పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు.చాలా ఏళ్ల తర్వాత బిపిఎస్ స్కీం వచ్చిందన్నారు. అయితే ఈ స్కీము పై ప్రజలకు ఎటువంటి అవగాహన ఉండదని తెలిపారు. బిపిఎస్ నియమ నిబంధనలకు సంబంధించి పూర్తి అవగాహన చేసుకుని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్పొరేషన్ పాలకవర్గానికి ఇంకా మూడు నెలలు మాత్రమే గడువు ఉందని ఈ లోగా పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లకు పిలిపించి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఎస్సీ చెన్నకేశవరెడ్డి ఎం ఈ లు విజయకుమార్ రెడ్డి ధనలక్ష్మి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంజనీరింగ్ సెక్షన్ డీఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

మూడు రోజులుగా పార్టీ కార్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాలి వీడు రోడ్డు లోని ప్రీతం రెసిడెన్సి పక్కనగల టిడిపి పార్టీ కార్యాలయంలో గత మూడు రోజులుగా పండగ వాతావరణం నెల కొంది. పేదల నాయకుడు , బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి అయిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు ని అన్నమయ్య,, మదనపల్లి జిల్లాల తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులుగా అధిష్టానం నియమించడంతో జిల్లాలోని టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం మొదలైంది. ఉప్పొంగే అభిమానం వెల్లివిరిసిన వేళ తమ అభిమాన నాయకుని 60 అడుగుల కటౌట్ కి పాలాభిషేకం నిర్వహించారు అభిమానులు. విలువలతో కూడిన సరైన నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు అని పలువురు సీనియర్ నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంతోకాలం పార్టీకి విధేయుడుగా ఉంటూ కార్యకర్తలకు అండగా నిలిచిన వ్యక్తికి అధ్యక్ష పదవిని కేటాయించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎవ నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్ వాడి వ్యవస్థ అభివృద్ధికి అత్యాధునికమైన 5 జి స్మార్ట్ ఫోన్ లే కీలకం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో అంగన్ వాడి వ్యవస్థ అభివృద్ధికి అత్యాధునికమైన 5 జి స్మార్ట్ ఫోన్ లే కీలకం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. కోడూరు,ఓబులవారిపల్లి, పుల్లంపేట మండలాలకు చెందిన అంగన్ వాడి సిబ్బంది కలసి గురువారం సాయంత్రం కోడూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడిల అభివృద్ధికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. ఇక నుంచి అంగన్ వాడి అభివృద్ధిలో మార్పులు తీసుకురావాలన్నారు. 23 మిని అంగన్ వాడి నుంచి మెయిన్ అంగన్ వాడిలకు పదోన్నతులు కల్పించి అంగన్ వాడి కార్యకర్తలకు ఎమ్మెల్యే శ్రీధర్, వరలక్ష్మి ఉత్తర్వులు అందజేశారు. మూడు మండలాలలో 280 మంది అంగన్ వాడి కార్యకర్తలకు 5 జి స్మార్ట్ ఫోన్లు అందజేశామన్నారు. అంగన్ వాడి కార్యకర్తలకు సంబంధించిన న్యాయమైన సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని అంగన్ వాడి కార్యకర్తలు,యూనియన్ లీడర్లు ఎమ్మెల్యే దృష్టికి, వరలక్ష్మి దృష్టికి తెచ్చారు. తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి,సిడిపిఓ రేణుక,ఎ సిడిపిఓ సరళ, డిప్యూటీ ఎంపిడిఓ హరితమ్మ, పోతురాజు నవీన్, నార్జాల హేమ రాజ్,మౌలా పఠాన్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రాహుల్ రెడ్డి, నరసింహారెడ్డి,కిరణ్ కుమార్, అంగన్ వాడి సూపర్ వైజర్లు, యూనియన్ లీడర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గోపవరం : స్థానిక ఎన్జీఓ హోమ్లో మెడికల్ ఆఫీసర్స్ నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో గురువారం బద్వేల్ మునిసిపల్ కమీషనర్ వి వి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందేలా చూడటంలో క్షేత్రస్థాయి సిబ్బంది వార్డు హెల్త్ సెక్రెటరీస్ మునిసిపల్ సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. బద్వేల్ పట్టణంలో 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ 100% వ్యాక్సినేషన్ అందించడమే మన లక్ష్యమని, ఏ ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రాజంపేట కోసం విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర -నందలూరు : అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని మండల కేంద్రంలోని జ్ఞాన దీప్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు గురువారం ఆ పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్, ప్రిన్సిపల్ నిడిగింటి లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల నుండి నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు కే. వెంకటరమణ, లక్ష్మి నరసమ్మ,దివ్య,మీనా, రాజమ్మ, సుహాసిని,తులసి,సురేష్,అరుణ్ పాల్గొన్నారు.

కష్టపడే వారికే కమిటీలో నియామకం..పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికే కమిటీలలో నియామకం ఉంటుందని ఈస్ట్ జోన్ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని కడప నగరంలోని ఈస్ట్ జోన్ - 12వ డివిజన్ చిన్నచౌక్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక ప్రక్రియను ఈస్ట్ జోన్ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, 12వ డివిజన్ కార్పొరేటర్ సానుపు రెడ్డి శివకోటిరెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ స్థాయి నుంచే పార్టీని మరింత బలపడేలా కమిటీల నియామకం ఉంటుందన్నారు. ప్రజలకు మేలు చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 24/7 కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలిచే నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ నూరుల్లా, సోషల్ మీడియా వింగ్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని గురువారం రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఎంపీ మేడా రఘు నాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన వైసీపీ ముఖ్య నేతల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ లు, ఎంపీలు, శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయ కర్తలు,పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన ఆర్టీఐ నగర అధ్యక్షుడు పఠాన్. తౌహిద్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని వైసీపీ కడప నగర ఆర్టీఐ అధ్యక్షుడు పఠాన్. తౌహిద్ ఖాన్ తాడేపల్లి లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఆర్టీఐ నగర అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్లు ఓపిక పడితే మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని ప్రజల పడుతున్న కష్టాలను తెలుసుకొని వాళ్ళ తరపున మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు,కు కృతజ్ఞతలు తెలిపారు.

నిఖా వేడుకల్లో పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లాబకష్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గునికుంట్ల రోడ్డు వైపు ఉన్న గవర్నర్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన ప్రముఖ లారీ ఓనర్ గౌసుపీర్ కుమారుడు మన్సూర్ అహమ్మద్ నిఖా వేడుకలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తూముకుంట గ్రామ ఉపసర్పంచ్ గౌస్ బాషా, షేక్ అమీర్ భాష, ఆరిపుల్ల, మహబూబ్ బాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం..

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా ప్రతిష్టాత్మకమైన అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎకనామిక్ టైమ్స్ సంస్థ ప్రకటించినందుకు దేశంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూసంస్కరణలను పెట్టుబడులకు గాను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని అందుకుగాను పారిశ్రామికవేత్తలు న్యాయవేత్తల అత్యున్నత స్థాయి జ్యూరీ ప్రశంసించిందని పాలనలో సంస్కరణలు వేగం విశ్వాసంపై చూపిన నిబద్ధతకే ఈ అవార్డు నిదర్శనమని చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర అభివృద్ధికి నాయకత్వం అవసరమని పారిశ్రామికవేత్తలకు వారికి సహాయ సహకారాలు అందిస్తారన్నారు.

ప్రకటన

అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం, శిభ్యాల గ్రామం, పెద్దిరెడ్డి గారి పల్లెలోని శ్రీ కోదండ రామాలయంను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపు జిల్లా దేవాదాయ అధికారి, రాయచోటి, అన్నమయ్య జిల్లా వారికి లిఖితపూర్వకంగా తెలియజేయగలరని సి. శివయ్య ఒక ప్రకటనలో తెలియజేసినారు.

క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలి :జిల్లా ఉద్యాన అధికారి సతీష్

విశాలాంధ్ర-మైలవరం : పంట పొలాలకు క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించాలని జిల్లా ఉద్యాన అధికారి సతీష్ పేర్కొన్నారు.మండలంలోని చిన్నకోమెర్లలో గురువారం ఉద్యాన శాఖ, కడప ఆధ్వర్యంలో సంహిత సాయిల్ సోలుషన్స్ వారు క్రిమి సంహారక మందులు, రసాయనికి ఎరువుల వాడటం తగ్గిస్తు బయో ఫెర్టిలైజర్స్ వాడుకుని పెంపొందించాలని ఉదేశ్యం తో సమగ్ర సస్యరక్షణ చర్యలపైన రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గురు భాస్కర్ మాట్టడుతూ వ్యవసాయ శాఖ పథకాలు మరియు సబ్సిడీ ద్వారా వేపనూనె అందిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమలో సంహిత సాయిల్ సోలుషన్స్ ప్రతినిథులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది,రియా ఆగ్రోస్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిథులు పవన్, హరీష్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్

వీశాలాంధ్ర-కడప : ఈ నెల 11వ తేదీన కడప నగరం, స్వరాజ్ నగర్ లోని ఖాళీ ఎన్‌జీవో ప్లాట్స్‌లో శ్రీరామ నగర్ కు చెందిన వల్లెపు వెంకటయ్య అలియాస్ వెంకట్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన పైన మృతుడి తల్లి అయిన వల్లెపు సుబ్బమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు 12.12.2025 వ తేదిన రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ బి.రామక్రిష్ణా రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తు లో బాగంగా ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహకారంతో సంఘటనా స్థలం లో కీలక ఆధారాలను సేకరించారు. అయితే హత్య చేసిన వారిని గుర్తుంచుటలో 'సోను' అనే జాగిలం ముఖ్య పాత్ర పోషించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అరుణ్ కుమార్ ఏ అరుణ్ మరియు అతని బందువు అయిన చట్టంతో సంఘర్షణ పడిన బాలుడు వీఆర్ఓ సహకారం కోరి, పోలీస్ ల ఎదుట లొంగి పోయినారు. తదుపరి రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ. శ్రీ రామక్రిష్ణా రెడ్డి ప్రధాన నిందితుడు అయిన అరుణ్‌ను కోర్టులో హాజరు పరచగా, అతనిని రిమాండ్ కు తరలించినారు. అదేవిధంగా చట్టంతో సంఘర్షణ పడిన బాలుడు ని కూడా హెూం కు తరలించినారు. ఈ హత్యకు సంబంధించిన వస్తువులు, ఎలక్ట్రానిక్ ఆధారాలు (మొబైల్ ఫోన్లు, ఫోటోలు, వీడియోలు మొదలైనవి) సేకరించి, వాటిని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించబడుతుంది. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతున్నది. మరిన్ని ఆధారాల సేకరణ, నివేదికల స్వీకరణ అనంతరం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఈ కేసులో నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేసినందుకుగాను, జిల్లా, యస్.పి. దర్యాప్తు అధికారి సి.ఐ. బి.రామక్రిష్ణా రెడ్డిని దర్యాప్తు సిబ్బంది యస్.ఐ. సుబాష్ చంద్ర బోస్, క్లూస్ టీం సిబ్బంది యస్.ఐ. యస్.వినీల, డాగ్ స్క్వాడ్ సిబ్బంది మాబుసేన్, సుదీర్ రాజ, సోను జాగిలం, హెడ్ కానిస్టేబుల్ హరి ప్రసాద్, సుధాకర్, కానిస్టేబుల్ ఇస్మాయిల్, సుందర్,ఎన్.వి సుధీర్ రాజాలను అభినంధించారు.

గుండెపోటుతో ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ మృతి

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎం.టి విభాగంలో ఏ.ఆర్.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న పి.వసంత్ కుమార్ గురువారం తెల్లవారుఝామున గుండెపోటుతో మృతి చెందారు. ఏ.ఆర్.ఎస్.ఐ మృతి పట్ల జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఏ.ఆర్.ఎస్.ఐ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ స్వగృహం కడప నగరం భాకరాపేట స్వామి నగర్ లోని పార్థివ దేహానికి పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న వసంత్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ 1992 బ్యాచ్ కు చెందిన వారు. భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

మహిళల చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - చిట్వేలి : విద్యార్థి దశ నుండే మహిళల చట్టాలపై బాలికల వేధింపులపై బాల్య వివాహాలపై అవగాహన అవసరమని. చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్ వెల్లడించారు. గురువారం చిట్వేలి మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పాఠశాల ప్రిన్సిపల్ తులసి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు వరమన్నారు. సాయంత్రం శక్తి టీం తో కలిసి నక్కలపల్లి గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ..

విశాలాంధ్ర-రాజంపేట : చుక్కపల్లె చెరువు అధ్యక్షులు లింగుట్ల వెంకటయ్య నాయుడు సాంవత్సరికం సందర్భంగా గురువారం వారి తనయులు లింగుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామసముద్రం కొట్టాల పల్లి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు అన్న వితరణ చేసి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ చక్రధర్ రాజు, టిడిపి మండలాధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, ఉమ్మినేని విజయ్, నారాయణ నాయుడు, పోలూరి కృష్ణమూర్తి నాయుడు, రెడ్డిపాక శివ, లింగుట్ల నరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎంఈలో కడప ఐఎంహెచ్ పీజీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కడప : వైయస్సార్ కడప జిల్లా రిమ్స్ ఆవరణంలో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎంఈలో ప్రతిభ కనబరిచారు. ఈనెల 13, 14 తేదీలలో నంద్యాలలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మానసిక వైద్య విభాగం సీఎం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప రిమ్స్ ఆవరణంలోని ఐఎంహెచ్ కు చెందిన పీజీ ఫైనలియర్ వైద్య విద్యార్థులు డాక్టర్ ఏ.శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ఎం. శ్రీ చరిత క్విజ్ పోటీలలో పాల్గొని బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఐఎమ్‌హెచ్ వైద్యులు కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. జమున ను కలిశారు. ప్రిన్సిపల్ బహుమతి గెల్చుకున్న పీజీ ఫైనల్ ఇయర్ వైద్య విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎమ్ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రాముడు, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ డి సునీత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ షాహిద్ భాష, డాక్టర్ సరిత, డాక్టర్ సందీప్, డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ నగేష్, డాక్టర్ విశాలాక్షి విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులకు మేలు చేసే వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-చాపాడు : విద్యార్థుల అభ్యున్నతికి వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని ఎంఈఓ రవిశంకర్ తెలిపారు. మండల కేంద్రం లోని ఉర్దూ హైస్కూల్‌లో గురువారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడానికి విద్య, వైజ్ఞానిక సదస్సులు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి ప్రదర్శనల్లో భాగస్వాములు కావాలన్నారు. మండల పరిధిలోని అన్ని హైస్కూల్స్, కస్తూరిభా పాఠశాలల నుండి 8, 9 విద్యార్థులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు

విశాలాంధ్ర - లింగాల : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం లింగాల ఎస్సై డి. జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా లారీలు, ఇతరత్రా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులకు హెల్మెట్ ధరించని వారికి ఫైన్లు విధించారు. ఈ సందర్భంగా నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని ఎస్సై సూచించారు.

నిరాహారదీక్షను విరమింప చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని చేపట్టిన నిరాహార దీక్షలు గురువారానికి 5 వ రోజుకు చేరుకున్నాయి. గురువారం ఆటో యూనియన్ నాయకులు రిలే నిరాహారదీక్షల్లో కూర్చోన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్యమాలను ఉదృతం చెద్దామని పిలుపునిచ్చారు.దీక్షల్లో కూర్చొన్న వారికి సాయంత్రం ఎమ్మెల్యే శ్రీధర్, మహిళా నాయకురాలు వరలక్ష్మి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, మౌలా పఠాన్,అంకిపల్లె భువనేశ్వర్,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జుబైర్,మారెళ్ల రామకృష్ణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

విశాలాంధ్ర- రామాపురం: ప్రతి ఒక్కరూ స్కూటర్ లిస్టులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని రామపురం ఎస్ఐ. బి.ఎం. శివ కుమార్ తెలిపారు. కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో గురువారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ వెహికల్ నడిపే ప్రతి వ్యక్తికి హెల్మెట్తోతో పాటు బండి ఆర్ సి లైసెన్సు తప్పకుండా ఉండాలన్నారు. మోటర్ వెహికల్ నడిపే వ్యక్తి నిదానంగా నడపాలన్నారు. అతివేగంగా నడిపి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

విశాలాంధ్ర -మైలవరం : ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెట్ ధరించాలని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మైలవరం నుండీ దొమ్మనంద్యాల, వేపరాల, మైలవరం గ్రామలలో సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.దొమ్మరానంద్యాల లో వాహనాలు తనిఖీ నిర్వహించారు.

సైన్స్ ఫేర్ ను ప్రారంభించిన డిప్యూటీ డిఇఓ నాగయ్య

విశాలాంధ్ర -నందలూరు: మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్) ను రాయచోటి డిప్యూటీ డిఇఓ నాగయ్య శుక్రవారం ప్రారంభించారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో మండలంలోని అన్ని పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు తమ తమ వైజ్ఞానికాంశాలను ప్రదర్శించారు. మొత్తంగా ఏడు విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు.విభాగానికి ఒకటి చొప్పున గెలుపొందిన వైజ్ఞానిక ప్రదర్శనలు శనివారం జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో ప్రదర్శింపబడతాయని డిప్యూటీ డిఇఓ నాగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకట రమణ, నందలూరు జూనియర్ కళాశాల అధ్యాపకులు రామ్మోహన్ రెడ్డి, సురేష్, సమతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ పిడి హైమావతి

విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సేవలోను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారని పిడి హైమావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చప్పిడి మహేష్ నాయుడు మండల ఎంపీపీ రాజమ్మల ఆధ్వర్యంలో 5జి స్మార్ట్ ఫోన్ లను అందజేశారు.

పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ :ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,ఎస్ఐ ఎస్ఎంకె హుస్సేన్,మండల విద్యాశాఖ అధికారి -2:రవి నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక గణితంతో పాటు ఏడు రకాల మోడల్స్ ను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్ లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పించ ప్రధానోపాధ్యాయురాలు షాకిరాభాను, సుండుపల్లి ప్రధానోపాధ్యాయురాలు షాకిర బేగం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం రాజకీయ రిజర్వేషన్ల సాధన కోసం పాదయాత్ర

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం రాజకీయ రిజర్వేషన్ల సాధన కోసం 2026 జనవరి 10 తో తారీఖున అనంతపురం జిల్లా కదిరి నానా దర్గా సర్కిల్ నుంచి ప్రారంబమయ్యే శాంతి యుత పాదయాత్రను విజయవంతం చేయాలని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ పిలుపునిచ్చారు. గురువారం తన క్యాంపు కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ముస్లింలను పావులుగా వాడుకుని వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.12 శాతం ఉన్న ముస్లింలు విద్య, సామాజిక, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారన్నారన్నారు.దేశ వ్యాప్తంగా వెనుకబడిన ముస్లిం మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు.శాంతి యుత ఉద్యమాల ద్వారా మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.

మాజీ సీఎంను కలసిన చింతల రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర - పీలేరు : విజయవాడ తాడేపల్లి కేంద్ర వైకాపా కార్యాలయం నందు వైకాపా పార్టీ అధ్యక్షులు,నేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డిని పీలేరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు చింతల రామ చంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా గురు వారం కలిశారు.పీలేరు నియోజకవర్గం లోని సమస్యలు, పార్టీ బలోపేతం తదితం అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేయని ఆరో వాటర్ ప్లాంట్

పాఠశాలకు నిధులున్నా ఖర్చు చేయని అధికారులు..?

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరకు నీటి శుద్ధి జల కేంద్రాలను గత ప్రభుత్వం విద్యార్థులలు ఆరోగ్యంగా ఉండాలని కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాడు నేడు ద్వారా పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్లను మంజూరు చేయడంతో బ్రహ్మంగారిమఠం మండలానికి 21 ఆర్వో వాటర్ ప్లాంట్‌లను మంజూరు చేయడంతో విద్యార్థులు ఫ్లోరైడ్ వాటర్ నీటి నుండి సురక్షిత నీటి కొరకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నాడు నేడు తో పాఠశాలకు ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్ది ఆర్.ఓ వాటర్ ప్లాంట్లను మంజూరు చేశారు అయితే ప్రస్తుతం బ్రహ్మంగారిమఠం మండలంలో ఉన్న పాఠశాలలో 10 మాత్రమే పనిచేస్తుందని 11 పాఠశాలలో 11 ఆర్ఓ నీటి శుద్ధి చేసే జల కేంద్రం మిషిన్లు పనిచేయకపోవడం రిపేరుకు నోచుకోలేక స్కూల్ కె అలంకారణంగా ఉన్నాయని ప్రభుత్వం పాఠశాలకు మెయింటింగ్ కొంత నిధులు మంజూరు ఆర్వో వాటర్ ప్యాంట్లురిపేరు కూడా నోచుకోకపోవడం అధికారులు వచ్చామా పోయామా అనే తప్ప విద్యార్థుల భవిష్యత్తు వారి వారెగాల పట్ల అధికారులు చూపించకపోవడం పంచేని ఆరో వాటర్ ప్లాంట్లు పాఠశాలలు,మల్లేపల్లి పంచాయతీలో చెంచయ్య గారి పల్లె స్కూల్ పలుగురోళ్లపల్లె మెయిన్ స్కూల్, కేశపురం పాపిరెడ్డి పల్లె పీసీ పల్లె రాజు పేట, పెద్దిరాజు పల్లె,డి అగ్రహారం రేకులకుంట ఎన్ గొల్లపల్లి జెడ్ గొల్లపల్లి పాఠ శాలల్లో ఆరో వాటర్ ప్లాంట్లు పనిచేయకపోవడం రిపేరుకు నోచుకోని ఆరో వాటర్ ప్లాంట్ లని విద్యార్థులు థాంక్యూ లా నీరును తాగుతున్నారని ట్యాం కులు కూడా శుభ్రం చేస్తున్నారో లేరో పరిస్థితులు ఉన్నారని అధికారులు ఇప్పటికైనా ఆరో వాటర్ ప్లాంట్లు రిపేర్ కు నోచుకునే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అమ్మవారి శాల మాజీ అధ్యక్షులు మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం మాజీ అధ్యక్షులు ముచ్చర్ల చిన్న వెంకట సుబ్బయ్య అకాల మరణం మృతి చెందాడని అవోపా కమిటీ అధ్యక్షులు ముచ్చర్ల శేషయ్య, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం కమిటీ అధ్యక్షులు అయ్యాను వెంకట సురేష్ బాబు కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటసుబ్బయ్య అమ్మవారి శాలకు ఎంతో సేవ చేశారన్నారు.

10 విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - పీలేరు :పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచడానికి అత్యధిక మార్కుల సాధనకు నిర్వహిస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను సమర్థ వంతంగా నిర్వహించడానికి ఉపయోగ కరంగా ఉండే విధంగా అన్నమయ్య జిల్లాలోని 337 ప్రభుత్వ పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు ఏడు సబ్జెక్టులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశామని డిసి ఈ బి సెక్రటరీ తాటిపర్తి గంగాధరం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షరీఫ్, లక్ష్మీదేవి ,రామమూర్తి రమణయ్య అశోక్ ,ఫరూక్, సురేంద్ర పాల్గొన్నారు.

ఏజే హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

విశాలాంధ్ర - పీలేరు : మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, ఏజే హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపు్ల కె.వి పల్లి మండలం నూతన కాల్వలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. దాదాపు 153 మంది రోగులు పాల్గొన్నారు. డాక్టర్లు అలీమ్, జెనీఫర్ బృందం, మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షైక్ షాహింషా, వైస్ ప్రెసిడెంట్ హసన్ భాష, సెక్రటరీ షేక్ మోదీన్ భాష(బుజ్జు), ట్రెజరర్ షేక్ షాజహాన్, జాయింట్ సెక్రెటరీ హైదర్ అలీ, వర్కింగ్ సెక్రటరీ అత్తారిజ్వాన్, ప్రోగ్రాం ఇంచార్జ్ పటాన్ ఆదిల్ ఖాన్,వాలంటరీ ఇంచార్జ్ షేక్స్ సుహెల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్‌లు పంపిణీ : ఏఎంసీ ఛైర్మన్ రామమూర్తి

విశాలాంధ్ర - పీలేరు :4%స్త్ర% ఫోన్లతో సమస్యలు తొలగి క్షేత్రస్థాయిలో రిపోర్టింగ్ వేగవంతం కావడానికి అంగన్వాడీ కార్యకర్తలకు ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తి కూటమి శ్రేణులతో కలిసి పంచాయతీ కార్యాలయంలో 5జి స్మార్ట్ మొబైల్స్ పంపిణీ చేశారు.సిడిపిఓ రాజమ్మ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు 223మందిమహిళలకు మొబైల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, టిడిపి ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, (సాపల సూరి) మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, జనసేన మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, రెడ్డి ముని,రాజేష్,ధన శేఖర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నిరుద్యోగ భృతి ఎప్పుడు?డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర -గోపవరం : నిరుద్యోగ భృతి హామీని ఎప్పటి నుండి అమలు చేస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య మంత్రిని సూటిగా ప్రశ్నించారు. గురువారం బద్వేల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పిస్తామని,ఉద్యోగం వచ్చినంతవరకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇంత వరకు ఈ హామీ అమలు కాలేదన్నారు.ఇప్పటికైనా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి అచ్యుతరాజు, కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ అధ్యక్షులు పగడాల నరసింహ బద్వేలు గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని తూర్పుపల్లి కి చెందిన అకేపాటి చంగల్ రెడ్డి కి 52.551, ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు కు చెందిన గాడిదల వెంకటయ్య కు 32,100 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి అప్యాయంగా పలకరించి చెక్ లను అందజేసి వారిలో ఆనందాన్ని నింపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య పరంగా మానసికంగా ఆర్థికంగా చితికిపోయిన భాదితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల విశ్వనాథరెడ్డి, మల్లిఖార్జున,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, చింతారెడ్డి గుండాల్ రెడ్డి, అకేపాటి సుకుమార్ రెడ్డి,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - పీలేరు :పీలేరు పట్టణంలోని ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలపై దృష్టి సారించాలని మాల మహానాడు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ పి.లోక వర్ధన్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, లు మాట్లాడుతూ అక్రమ వసూళ్లు చేస్తున్న ఆసుపత్రులపై దృష్టి సారించి ఆరోగ్య శ్రీలో అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేసేవిధంగా అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

భవిష్యత్ సాంకేతిక పురోగతికి ఏఐతోనే సాధ్యం : పరిశోధన విద్యార్థిని దీప

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు గూగుల్ క్లౌడ్ ఏఐ బూట్ క్యాంప్ వర్కుషాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నై కు చెందిన ప్రగ్యాషల్ క్లౌడ్ సోలుషన్స్ కంపెనీ ఫౌండర్ మరియు సిఈఓ కే.యుగేంద్ర బాబు, డైరెక్టర్ పి.దీప మరియు బిజినెస్ ఆపరేషన్స్ ప్రతినిధి జి.అమృత సాయి పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఈఓ కే.యుగేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, ప్రగ్యాషల్ క్లౌడ్ సోలుషన్స్ కంపెనీ డైరెక్టర్ పి.దీప మాట్లాడుతూ గూగుల్ క్లౌడ్‌తో ఏఐ పై పరిశోధనలు భవిష్యత్ సాంకేతిక పురోగతికి సాధనంగా నిలుస్తుందన్నారు.ప్రిన్సిపాల్ పి.రామనాథన్, విభాగాధిపతి ఆర్.కల్పనా, కోఆర్డినేటర్స్ చొక్కనాథన్, ఏం . గణేష్ రెడ్డి, విశ్వనాధ్ పాల్గొన్నారు.

అంగనవాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

విశాలాంధ్ర-బి.కొత్తకోట : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బి కొత్తకోట పిటిఎం కురబలకోట మండలాల్లో పనిచేస్తున్న అంగనవాడి కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ ఫోన్లు గురువారం బి.కొత్తకోట అంగనవాడి కార్యాలయంలో సిడిపిఓ భాగ్యమ్మ సీనియర్ అసిస్టెంటు లత పంపిణీ చేశారు. 51 మందికి ప్రమోషన్ ఆర్డర్ కాపీలు అందజేశారు.బిపిసి అజయ్ కుమార్ సూపర్వైజర్లుజి.జయరాణిజి.గౌరీదేవిసిడిజి. హి జాద్ ప్యారి సిడి.నాగరత్నమ్మ పి.రామలక్ష్మి. జి.రాధమ్మ యం.ప్రభావతమ్మ. యస్.మౌలాబీ. మూడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు-ఎంపిడిఓ శివసంకరయ్య

విశాలాంధ్ర - పీలేరు :పిల్లలకు నాడీ వ్యవస్థ దెబ్బతిని అంగవైకల్యానికి దారి తీసే పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి అందరి మద్దతు అవసరమని మండల అభివృద్ధి అధికారి,డా: గిరీష, డాక్టర్ రాధా మాధవి సంయుక్తంగా పేర్కొన్నారు. మండలం స్థాయి 0-5 సం: పిల్లలు 7,896 మంది పిల్లలను లబ్ధి దారులు గుర్తించామని,44 పోలియి యూని ట్స్‌లో సిబ్బంది పోలియో చుక్కలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో క్షేత్ర సాయి పర్యవేక్షకులు ఐసిడిఎస్ టీచర్లు ఏఎన్ఎంలు సిహెచ్ఓలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు .

చెత్తకుప్ప తొలగింపు

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని పెద్దూరు ఉర్దూ స్కూల్ వద్ద ఉన్న చెత్త కుప్పను పంచాయతీ అధికారులు తొలగించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఉర్దూ స్కూల్ ముఖ ద్వారం నిర్మాణం పనులు జరుతున్నందున పాఠశాల ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలు, చెత్తను బయట వెయ్యడం జరిగిందన్నారు.ఆ చెత్త కుప్పను గురువారం జేసీబీ యంత్రం, ట్రాక్టర్ల సహాయంతో పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు.పారిశుద్ధ్య పనుల అనంతరం దోమల వ్యాప్తిని అరికట్టడం కోసం బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు.చుట్టుప్రక్కల నివాసముంటున్న వాళ్ళు పాఠశాల ప్రాణగణంలో చెత్తాచెదారం వెయ్యవద్దని సూచించారు.

చోరీ గృహాలను పరిశీలించిన డిఎస్‌పి

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : ఆర్‌టిపిపి కాలనీలోని ఎఫ్, జి టైపు నాలుగు గృహాలలో దొంగలు పడి బంగారు, వెండి ఎత్తుకెళ్లిన ఘటనకు సంబంధించి గురువారం జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వరరావు, కొండాపురం సిఐ రాజా పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించే ప్రయత్నం చేశారు. కేసు కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు.

పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం

ఎస్‌టియు రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు ఎస్ఎండి ఇలియాస్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ పాఠశాలల,విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి గత 79 సంవత్సరాల నుండి ఎస్టీయూ రాజీలేని పోరాటం చేస్తూ వస్తుందని ఎస్ టి యు రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు ఎస్ ఎండి ఇలియాస్ బాష అన్నారు. స్థానిక వి.వి.ఆర్.ఎస్.టి.యు భవన్ నందు మెగా డీఎస్సీ -2025 ఉపాధ్యాయుల సమావేశం కడప నగర శాఖ అధ్యక్షుడు షైక్ సాదిక్ అలీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇలియాస్ బాష మాట్లాడుతూ 2025 డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరతను తీర్చడం సంతోష దాయకమని కానీ పూర్తి స్థాయిలో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం ఇంకను సుమారు జిల్లాలో 500 పోస్టులు అవసరమని ప్రభుత్వం ట్రాన్స్ఫర్ యాక్టు చట్టబద్ధత చేసినప్పటికీ ఈనాటికి కూడా చాలామంది ఉపాధ్యాయులు లేక ఇంకనూ పాత స్టేషన్ లోనే పనిచేస్తున్నారని వెంటనే వారిని రిలీవ్ చేసి పూర్తిస్థాయిలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని అన్నారు.రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలకు ఉప విద్యాధికారి మంజూరు చేసి విద్యా క్షేత్రాన్ని బలోపేతం చేయాలని ఇంటర్ మేనేజ్మెంట్ ట్రాన్స్ఫర్లు జరపాలని అర్హులను అర్హులైన ఎస్జీటీల ద్వారా స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్యా మాట్లాడుతూ ఎస్ టి యు పోరాటలతో ఎన్నో విజయాలు సాధించిందన్నారు.అనంతరం 2025 డీఎస్సీ ఉపాధ్యాయులకు సేవ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.సురేష్ బాబు , జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య సీనియర్ నాయకులు బాలగంగి రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆర్థిక కార్యదర్శి సుగుఫ్తాయాస్మిన్ జిల్లా నాయకులు రాజగోపాల్ రెడ్డి అనిల్ బాబు పద్మాకర్ మరియు నగరపాలక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఖాదర్ ఖాన్

విశాలాంధ్ర-గుర్రంకొండ : రాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఖాదర్ ఖాన్ పార్టీ నియ మించడం హర్షిని ఏమని వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తరిగొండ నౌషాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు టిడిపి పార్టీతోనే గుర్తింపుని ముస్లింల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చూపిస్తున్న ప్రాముఖ్యత ముస్లిం సోదరులు గమనించాలన్నారు పటాన్ ఖాదర్ ఖాన్ ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా వైఎస్ జబీవుల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొద్దుటూరు పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబీవుల్లాను నియమించారు. కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జబీవుల్లా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన సీఐ వంశీనాథ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు 2 టౌన్ సీఐగా బదిలీపై వచ్చిన వంశీనాథ్ గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కామానూరులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బొకే అందజేసి పలు విషయాలపై చర్చించుకున్నారు.

జిల్లా ఖో ఖో జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు ప్రకాశం జిల్లా జె. పంగులూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీలలో పాల్గొనే జిల్లా ఖో ఖో జట్టుకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కడప పరిధిలో రైల్వే స్టేషన్‌లో గురువారం క్రీడా దుస్తులను అందించారు. జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి జె. నరేంద్ర మాట్లాడుతూ జూనియర్స్ జిల్లా ఖో ఖో జుట్టుకు కేఎన్ఆర్ ఎస్టేట్ కడప(సుధీర్) క్రీడా దుస్తులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కడప జిల్లా ఖో ఖో అసోసియేషన్ సభ్యులు కె. సుధీర్ ఎం .పవన్ కుమార్, రవి కృష్ణయ్య, రామ్మోహన్, షరీఫ్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లికార్జున రెడ్డి, అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: మండల పరిధిలోని కొండూరు గ్రామం ఎస్సీ కాలనీకిచెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నేలటూరు ఓబయ్య కుమారుడు నేలటూరు ఓబులేసు(43) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపు దిప్పు.మల్లికార్జున రెడ్డి, మాజీ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లికార్జున రెడ్డి అమర్నాథ్ రెడ్డిలతో పాటు సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి, పాల కొండు. రాజగోపాల్ రెడ్డి, బుర్రి.రాజా యాదవ్ , ఎలక్ట్రీషియన్ నాగిరెడ్డి , నేలటూరు ఓబులపతి,పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి : ఎస్సై రామకృష్ణ

విశాలాంధ్ర-గాలివీడు: మాధకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని వాటికి దూరంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు.గురువారం శక్తి టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఎస్సై రామకృష్ణ గోట్టివీడు జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమను తాము రక్షించుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, శక్తి టీమ్ సభ్యులు పిలుపునిచ్చారు.

అమరవీరుడు రాజేష్ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం :తోటపల్లె పంచాయతీ పాపిరెడ్డి పల్లెకు చెందిన వీర జవాను, కొడవటిగంటి రాకేష్ 2007 బ్యాచ్, ఐటిబిపి జవాన్‌గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఛత్తీస్‌గడ్‌లోని అంబూజ్ ప్రాంతాలలో మావోయిస్టులు ఐఈడి పేలి కొడవటి కంటి జవాన్ రాజేష్ ప్రాణాలు కోల్పోయారు. రాజేష్ విగ్రహ ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ జోసేప్ తో కలిసి ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు కొడవటిగంటి గురవయ్య జిల్లా నాయకులు పూలమనేసి నివాళులర్పించారు.మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి కొడవటిగంటి రాజేష్ కుటుంబానికి న్యాయం వారి దృష్టికి విషయాన్ని వాటి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్, నియోజకవర్గ ఎం ఈ ఎఫ్, అధ్యక్షులు లక్కినేని బాబు, బాలసుబ్బయ్య, కిరణ్ మన్నె పల్లె గోపాల్ బాలాజీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నారాయణ చలపతి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వరరావు, ఎంఎస్పి అధ్యక్షులు సలిగి సుభాష్, రాజేష్ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

శక్తి టీమ్ విస్తృత అవగాహన

విశాలాంధ్ర-గుర్రంకొండ :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుర్రంకొండ ఎస్సై బాలకృష్ణ విద్యార్థులతో మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజంపై కలిగించే దుష్పరిణామాలు, పోక్సో చట్టం ద్వారా పిల్లలకు లభించే రక్షణ గురించి స్పష్టంగా వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం పెరిగిందని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు.

షంషేర్ షావలి దర్గా ముతవాలిగా కాలేశ్వ మస్తాన్ నియామకం

విశాలాంధ్ర-గుర్రంకొండ : దర్గా మతవల్లిగా పఠాన్ కాలేశా మస్తాన్ నియామక పత్రాలను విజయవాడ వాక్ఫ్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ అలీ,,రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజిత్, నియామక పత్రాలను అందజేశారు. గతంలో దర్గా ముతవల్లిలుగా వారి వంశంలో కాలేషా మస్తా, తాత లాల్ ఖాన్, వారి తండ్రి దస్తగిరి ఖాన్ పనిచేశారు వంశం పాదం పరంగా కాలేశా మస్తాన్ను నియమిం చారు. వారి నాన్న మరణాంతరం దర్గా దీపారాధన ఫాతిహా, నిత్యం సేవా అందిస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఇతని ఆధ్వర్యంలో గ్రంధోత్సవం ఉరుసు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ వేలాది మందికి అన్నదాన కార్యక్రమం కూడా ఇక్కడ నిర్వహిస్తారు. కాలేశా వస్తాను మోసవల్లిగా నియమించడం వల్ల దర్గా భక్తులు గ్రామస్తులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి :రాష్ట్ర నేత గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలనీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిరిధర్ రెడ్డి జిల్లా నేత మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని బెస్తావేముల గ్రామంలో వైసీపీ గ్రామ కమిటీల నియామకం సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిశీలకులు గిరిధర్ రెడ్డి,మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి జెండాలను గ్రామాల్లో ఎగరడంతోపాటు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ వినయ్ కుమార్ రెడ్డి,పెద్దముడియం పరిశీలకులు చిన్న కోమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, బీసీ నేత రామాంజనేయులు,జడ్పీటీసీ మహాలక్ష్మి, దోడియం కిషోర్ కుమార్ రెడ్డి, నార్జంపల్లె శివారెడ్డి, వద్దిరాల ఉపసర్పంచ్ కులయప్ప, సుబ్బ నరసయ్య, చిన్న వేణుతుర్ల సుబ్బారాయుడు, నక్కవానిపల్లె రంగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి బెస్తావేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం :చప్పిడి రమేష్ నాయుడు



విశాలాంధ్ర- సుండుపల్లె : మండల కేంద్రంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు కోరారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద రోడ్డుపై మురికి నీరు నిలువ ఉండడంతో పాదరక్షలు,వాహనదారులు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని సొంత నిధులతో శుభ్రం చేయించారు.

భూపేష్ నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : తెలుగు దేశం పార్టీ కడప పార్లమెంటు అధ్యక్షులుగా జమ్మలమడుగు టిడిపి బాధ్యతలు సి భూపేష్ రెడ్డిని నియమించడం పట్ల కూటమికి చెందిన తుమ్మలపల్లె బి. గంగాధర్ రెడ్డి, ఎర్రగుంట్ల టి. మోహన్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ భూపేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతికి చేరుకొని ప్రజాసేవకు కంకణబద్ధులై పనిచేస్తారని వారు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. అంకిత భావం, నిబద్ధత, క్రమశిక్షణ, కార్యకర్తలకు అండగా ఉండే నైజం కలిగిన భూపేష్‌కు ఈ పదవి అప్పజెప్పడం పార్టీలో శ్రమించే వారికి ప్రాధాన్యత లభిస్తుందనడానికి ఇదే తార్కాణమని వారు గుర్తు చేశారు.

ప్రసాద్ బాబుకు ఘన సన్మానం

కార్యక్రమంలో వీరబల్లి టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర - వీరబల్లి : రాజంపేట నియోజకవర్గం పార్లమెంట్ మరియు అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కు ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం వీరబల్లి మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు తాటికుంట్ల శ్రీధర్ రెడ్డి మరియు తెలుగుదేశం కార్యకర్తలు అందరూ కలిసి రాయచోటి సువాసి పాలకొండ్రాయుడు గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి మండలం మారుమూల ప్రాంతంలో ఉన్నదని మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఆయన సువాసి ప్రసాద్ బాబుకు విన్నవించుకున్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా సుగవాసి ప్రసాదబాబు ఎన్నికైన సందర్భంగా, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వీరబల్లి మండల సీనియర్ టీడీపీ నాయకులు తాటిగుంట్ల శ్రీధర్ రెడ్డి ప్రసాదబాబుకు పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

అభివృద్ధి పథంలో సున్నపురాళ్లపల్లె పంచాయితీ

విశాలాంధ్ర - ఎర్రగుంట్ల : మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లెతో పాటు పంచాయతీలోని ఇండ్ల సిద్దాయిపల్లె గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. సర్పంచ్ టీ వరలక్ష్మి సారథ్యంలో పంచాయతీ పర్యవేక్షకులు మణినాథరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. పంచాయితీ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్, పర్యవేక్షకులు నిరంతరం శ్రమిస్తున్న నేపథ్యంలో పలు పనులు సాధ్యమయ్యాయి. సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు, మంచినీటి సరఫరా వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం పనుల పై వీరు ప్రత్యేక దృష్టి సారించి స్థానికుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు మణి నాదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పనులు చేయడంలో తమకు సంతృప్తిగా ఉందన్నారు.

ఇంధనం పొదుపు చేద్దాం-భావితరాలకు వెలుగునిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: ఇంధన పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దామని డి ఈ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక డివిజన్ ఆఫీసు నుండి గాంధీ సర్కిల్ వరకు విద్యుత్ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం అనే ప్రోగ్రాం ద్వారా విద్యుత్తును ఆదా చేసి భావితరాలకు బాటక నిలవాలని అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏఈఓ విజయలక్ష్మి, జగదీశ్ రెడ్డి రమేష్ రెడ్డి తదితర లైనింగ్స్ బెటర్లు లైన్మెన్లు విద్యుత్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు

విశాలాంధ్ర-తొండూరు: స్వచ్ఛభారత్ అమలు కోసం ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగం ఉన్నాయి. వీటి గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యర్థ పదార్థాలను సేకరించి వాటి ద్వారా సంపదను సృష్టించడం కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశం. చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా ఉండిపోవడంతో పారిశుధ్యం కూడా పడకేసిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన స్వచ్ఛభారత్ లక్ష్యం కోసం చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు..

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రిలే దీక్షలు

రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన కళాకారులు

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర ప్రభుత్వం రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాజంపేట పట్టణం పాత బస్టాండ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ కమిటీ దీక్షా శిబిరానికి రాజంపేట రైల్వే కోడూరు ప్రాంతాలకు చెందిన పలువురు కళాకారులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆవశ్యకత ఔన్నత్యాన్ని కొనియాడుతూ జిల్లాను రాజంపేట కేంద్రంగా చేయాలని కోరుతూ పలువురు కళాకారులు పాటలను గానం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు కళాకారులను అభినందిస్తూ పూలమాలలతో సత్కరించారు. అంతకుముందుగా ఘంటసాల ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఈ యొక్క అవకాశాన్ని కల్పించిన పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజంపేట పట్టణానికి చెందిన కళాంజలి సాంస్కృతిక సంస్థ, ఆలాపన ఆర్కెస్ట్రా రిథం ఆర్కెస్ట్రా కళాకారులు, గాయని గాయకులు ఎస్ కళాంజలి, కృష్ణారెడ్డి పెంచలయ్య, శీను, శివ, ప్రసాద్, ఆర్ వి సుబ్రహ్మణ్యం, పోస్ట్మాస్టర్ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ పోస్ట్మాన్ సీతారామయ్య గాయని మణులు పాల్గొన్నారు.

మొగమూరులో నిరంతరం నీరు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం ఇనగలూరు వద్ద నిర్మించిన మొగమూరు వాగులో ఎప్పటికీ నీరు నిల్వ ఉంది. వేసవి కాలం కూడా ఇక్కడ నీరు సమృద్ధిగా ఉండటం ఈ ప్రాంత రైతులు అదృష్టంగా భావిస్తారు. మొగమూరు వాగులో నీరు నిల్వ ఉండటం కారణంగా భూగర్భ జలాల నీటి మట్టం కూడా పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. దీని ద్వారా వివిధ రకాల పంటలను సాగు చేసుకునే అవకాశం ఉందని రైతులు తెలిపారు. గతంలో వినాయక నిమజ్జనం చేసేందుకు నీరులేక భక్తులు అవస్థలు పడ్డారు. ఆరేడేళ్లగా ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మొగమూరుకు కృష్ణాజలాలు రావడం, నిరంతరం నీరు నిల్వ ఉండటం ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు..

178 జీవో విడుదలపై హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రైవేట్ విద్యాసంస్థలకు అగ్నిమాపక శాఖ ఇచ్చే నిరభ్యంతర పత్ర వ్యవధిని ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీవో ఎమ్మెస్ నెంబర్ 178 ను విడుదల చేయడం పట్ల కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బిఎస్ రమణారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. యువ గళం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ విద్యాసంస్థలకు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో విడుదల చేసినందుకు లోకేష్‌కు జీవో విడుదలకు చొరవ చూపిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

డాక్టర్ వైద్యనాథ్‌కు సత్కారం

విశాలాంధ్ర- వేంపల్లి: వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా పని చేస్తున్న వేమవరం వైద్యనాథ్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న వేమవరం వైద్యనాథ్ ను ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా అ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయిరెడ్డి ఆదేశాలు మేరకు ప్రకటించడం జరిగింది. ఈమేరకు గురువారం బివిఎస్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు భీమవరం వైద్యనాథ్ ను శాలువాతో ఘనంగా సత్కారం చేపట్టారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ ప్రజల మన్ననలను డాక్టర్ వేమవరం వైద్యనాథ్ పొందడం జరిగిందని చెప్పారు. అలాంటి వ్యక్తి ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం సంతోషదాయకమని బివిఎస్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చేసి ప్రజలకు చైతన్య వంతులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ ఆర్ డ్రైవింగ్ కళాశాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

భూపేష్ రెడ్డి నియామకంపై హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడుగా జమ్మలమడుగుకు చెందిన భూపేష్ రెడ్డికి నియమించడం చాలా హర్షనీయమని టిడిపి యూత్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. నూతనంగా టిడిపి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన భూపేష్ రెడ్డిని గురువారం టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. టిడిపి పార్టీ యువతకు అవకాశం ఇవ్వడంతో పార్టీలో మరింత జోష్ పెచ్చేందుకు భూపేష్ రెడ్డి నియామకం ఎంతో పార్టీకి ఉపయోగ పడుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో భూపేష్ రెడ్డి సారథ్యంలో టిడిపి పార్టీ విజయఢంకా మోగిస్తుందని చెప్పారు.

సీఎం దృష్టికి అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేంపల్లి: మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర.రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎలా ఉంది పులివెందల అని ప్రస్తావించగా బీటెక్ రవి ఆధ్వర్యంలో జిల్లా లో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని దశాబ్ద ములుగా అభివృద్ధికి నోచుకోని ఎర్రబల్లె చెరువు నింపి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ కార్యకర్తలకు భరోసా ఇస్తూ మీరే దైవం అని తెలపగా చిరునవ్వు నవ్వారు. ఎన్నికలలో గెలిచి ప్రజలకు బీటెక్ రవి అండగా ఉన్నారని ఆయన మంచితనాన్ని గ్రహించిన వైసీపీ నాయకులు వైసిపి కార్యకర్తలు భారీగా ఈ పది రోజుల కాలంలోనే అనేక కుటుంబాలు బీటెక్ రవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గ లో టిడిపి రెపరెపలాడుతుందని తెలపడమునుజరిగినది ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు సార్ గారు ఈ విధంగానే కృషి చేయండి అని చెప్పి భుజం తట్టి చిరునవ్వుతో అభినందనలు తెలిపారు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజనులకు ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని అలాగే గిరిజనులకు అన్ని విధాలుగా త్రాగునీటి,రోడ్డు, నూతన ఇండ్లు ,విద్యా వైద్య ఇతర వసతులు కల్పించాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మరింత బలపడే దిశగా ముందుకెళ్తున్నామని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్,తెలిపారు.

మాజీ సర్పంచ్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - లింగాల : లింగాల మండలం మురారి చింతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పైడిపాల్ల పకీరప్ప ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు వైఎస్ఆర్ సీపీ మండల బీసీ విభాగ కన్వీనర్ బాబా హుస్సేన్, ఆయన కోడలు మురారి చింతల సర్పంచ్ షహీరతో పాటు కుటుంబ సభ్యులు ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించారు. వారికుటుంబసభ్యులు వృద్ధులకు భోజనం వడ్డించి సేవాభావాన్ని చాటారుఏటేటా పకీరప్ప వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ఆర్టీపీపీ కాలనీ భద్రతపై వినతి

నాలుగు ఇళ్లలో చోరీ.-5 తులాల బంగారు, కిలో వెండి అపహరణ

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : రాయలసీమ ధర్మల్ విద్యుత్ కేంద్రంలోని (ఆర్‌టిపిపి) వి.వి రెడ్డి నగర్ కాలనీలో వరుస దొంగ తనాలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతపై గురువారం ఉద్యోగ, కార్మిక వర్గాల ప్రతినిధులు పరిశ్రమ సిఈ వాసు దేవరావుకు వినతిపత్రం సమర్పించారు. గత రెండు దశాబ్దాలుగా కాలనీలో చోరీలు కొనసాగుతున్నప్పటికీ సరైన పోలీసు పెట్రోలింగ్ వ్యవస్థ లేకపోవడం, ఇందుకు అవసరమైన వాహన సదుపాయాన్ని పరిశ్రమ యాజమాన్యం కల్పించకపోవడం శోచనీయమని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటులో కూడా జాప్యం జరుగుతోంది అన్నారు. ఈ లోపాలను ఆసరాగా చేసుకుని దొంగ లు కాలనీలో విచ్చలవిడిగా సంచరిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఎఫ్, జి టైపు నాలుగు ఇళ్లలో దొంగతనాలు చోటు చేసుకోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదినారాయణ రెడ్డి, దేవచంద్ర ఇళ్లలో దొంగలు సుమారు 5 తులాల బంగారు, ఒక కిలో వెండి అపహరించుకు వెళ్లారని సిఈ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో చోరీల సమస్యను ప్రాధాన్యతతో పరిగణించి కాలనీలో భద్రతను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. పెట్రోలింగ్ వాహనాలు, సీసీ కెమెరాలు సమకూర్చాలని కోరారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు రాముడులు కోరారు. స్థానిక బాకరాపురంలో అర్బన్ హెల్త్‌సెంటరులో ఈ అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .నిండు నూరేళ్ల కు రెండు చుక్కలు అన్న నినాదంతో కారక్రమాన్ని ముందుకు నడిపించాలన్నారు. ఏఎన్ఎమ్, ఆశ,అంగన్వాడీలు ఉదయం 7 నుండి సాయంత్రం 5 గం" వరకు ప్రతి ఇంటికి వెళ్ళి 5 సం"లోపు పిల్లలను గుర్తించి వారందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. పిల్లలు ఆరోగ్య సమస్యలతో ఉన్న సరే కచ్చితంగా పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏంపిడిఓ.ఐ.సి.డి.ఎస్.అధికారిని సిబ్బంది పాల్గొన్నారు.

సీఐ ఆమెను ఆదుకున్నారు

విశ్వనాథ్‌ది చెలించే తత్వం

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : స్థానిక సీఐ విశ్వనాథరెడ్డి మానవత్వం చూపిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఖాకీలు కర్కశ హృదయులు కారు. అభాగ్యులు, అన్నార్తుల పట్ల చెలించే హృదయం కూడా కలిగిన వారని ఈ సంఘటన సాక్ష్యంగా నిలిచింది. గత కొన్ని రోజులుగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో ఆహారానికి నోచుకోక నడవలేని స్థితిలో ఉన్న ఓ మహిళను గమనించిన సీఐ విశ్వనాథరెడ్డి ఆమె పరిస్థితిపై చలించిపోయారు. వెంటనే తిప్పలూరులోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమ నిర్వాహకులను పిలిపించి ఆమెను వృద్ధాశ్రమానికి తరలించారు. గతంలో కూడా సీఐ ఇలాంటి అనాథలను ఆదుకున్న ఘటనలు కూడా ఉన్నాయి. తాము సైతం అభాగ్యుల సేవలో భాగస్వాములం అవుతామని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగ మురళి నిరూపించారని పట్టణ ప్రజలు ప్రశంసిస్తున్నారు. పోలీసు శాఖలో ఇలాంటి దయాగుణం ఉన్న అధికారులు ఉండడం విశేషం

.మంత్రి నారా లోకేష్‌కు రుణపడి ఉంటాం

: గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానుప్రకాష్

విశాలాంధ్ర-పులివెందుల: దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలకు అత్యంత ఆర్థిక భారంగా తయారైన ఫైర్ సంబంధించిన నిరభ్యంతర సర్టిఫికెట్ విషయంలో గౌరవనీయులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నారని కడప జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏదైనా పాఠశాల బిల్డింగ్ గతంలో అయితే ప్రతి ఏడాది ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి మొదటి అంతస్తు వరకు అనుమతి తీసుకోవాల్సి ఉండేది . ఆ విధంగా మండల స్థాయిలో లేదా నియోజకవర్గస్థాయిలో పాఠశాలలు నిర్మించినటువంటి నిరుద్యోగులకు ఈ నిర్ణయంతో చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. ప్రైవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొన్నటువంటి ఈ దశాబ్దాల కాలంనాటి సమస్యను ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాటి చిరంజీవి,ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖరంలు మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లటం వారికి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలకు కూడా సరైన గుర్తింపు మరియు గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నామని భాను ప్రకాష్ తెలిపారు. గౌరవ విద్యాశాఖ మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రైవేట్ విద్యాసంస్థల భవిష్యత్తుకు భరోసా కల్పించినట్లయింది. అతి త్వరలో ప్రైవేట్ విద్యాసంస్థల లోని అన్ని యూనియన్లను సంప్రదించి గౌరవ విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్సీల సహకారంతో కలిసి ఆయనకు ఒక వేదికగా ధన్యవాదాలు చెప్పే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రైవేటు ఉపాధ్యాయులకు చట్టం చేసి విధివిధానాలు రూపొందించాలి

వి.గంగా సురేష్, సమన్వయకర్త , ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపక ఐక్య వేదిక

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాల,కళాశాల, విశ్వవిద్యాలయాలలో దాదాపు లక్షా 50 వేలకు పైగావేలకు పైగా ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని వారి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, జీవన భద్రత కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రవేటు ఉపాధ్యాయ, అధ్యాపక ఐక్యవేదిక సమన్వయకర్త వి.గంగా సురేష్, డాక్టర్ సి మనోజ్ కుమార్‌లు కోరారు. గురువారం వారు కడప నగరంలో జిల్లా పరిషత్ వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమ బోర్డు కోసం జనవరి 11వ తేదీన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సదస్సుకు ప్రైవేటు పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారన్నారు. వెట్టిచాకిరి చేస్తున్న తగిన వేతనం లేదన్నారు, నిబద్ధత పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదన్నారు.ఏండ్లు తరబడి ఈ పని చేస్తున్న సామాజిక భద్రత లేదని ఆవేదన వ్యక్తం. ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయ అధ్యాపకుల కోసం నిర్దిష్ట వేతనం, ఉద్యోగ భద్రత సామాజిక భద్రత అంశాలతో చట్టం చేయాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని అలాంటిది లక్ష 50 వేల మందికి పైగా ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్నా ఉపాధ్యాయుల కోసం సంక్షేమ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. సంక్షేమ బోర్డు కోసం, ప్రైవేటు ఉపాధ్యాయుల చట్టం కోసం ప్రైవేటు విద్యా సంవత్సరంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం 2026 జనవరి 11న కడపలో సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల, అధ్యాపకులను యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేసిన సకాలంలో వేతనాలు చెల్లించకపోయినా వేధింపులకు గురి చేస్తున్నా 9849181961మమ్మల్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి మనోజ్ కుమార్, కళ్యాణ్, బ్రహ్మయ్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర- వేంపల్లి: స్థానిక వైఎస్సార్ వివేకా నంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సారథ్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు ప్రిన్సి పాల్ నాగేంద్ర తెలిపారు ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కల్లా రక్తదానం గొప్పదని, అత్యవసర పరిస్థితుల లో ఉన్న గర్భిణీలకు ప్రమాదాల సంభవించినప్పుడు, రక్తహీనత ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలు అవుతామన్నారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ కళాశాల నుండి 25 మంది విద్యార్థులు రక్తదానం చేయడంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ స్పెషల్ ఆఫీసర్ విశ్వేశ్వర నాయుడు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి సుధాకర్, మెడికల్‌ఆఫీసర్ ఎస్రా బేగం, వారి సిబ్బంది , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ గంగా ధర్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మాధవరావు, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, టీవీ అరవింద్, షఫీద్దీన్, రాజారెడ్డి, రేష్మ, ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దశ తిప్పుతున్న ప్రొద్దుతిరుగుడు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలంలో ఈ ఏడాది సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంట రైతన్న దశ తిప్పుతోంది. అన్ని సీజన్‌లలో ప్రొద్దుతిరుగుడు పంట వేస్తారు. వర్షాధారం లేదా నీటి వసతిపై ఆధారపడి పంట సాగు చేశారు. ఇంత వరకు ప్రకృతి అనుకూలిం చడంతో ప్రొద్దుతిరుగుడు పంటపై రైతులు ఆశలు నింపుకున్నారు. మూడు నెలల వ్యవధికి దిగుబడి ఇళ్ల చేరుతుంది. కాపు బాగా వస్తే ఎకరాకు 5నుంచి8 క్వింటాళ్ల ప్రొద్దుతిరుగుడు విత్తనాలు తయారవు తాయని రైతులు తెలి పారు. ప్రస్తుతం ధర కూడా క్వింటా రూ.5వేల నుంచి రూ.8వేల వరకు పలుకు తోందని రైతులు తెలిపారు. ఏది ఏమైనా ఎన్నో కష్టాలు వ్యయ ప్రయాసాలకు ఓర్చి సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంట ఆశాజనకండా ఉంది

మెడికల్ కలశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి



విశాలాంధ్ర-కడప : విజయవాడ గొల్లపూడిలోని ఎఐటియుసి కార్యాల యంలో గురువారం ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం కార్యనిర్వాహక అధ్యక్షుడు బాలరాజు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం నందు మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని తద్వారా ప్రజలకు మరియు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్ సౌకర్యాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశమునందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతుకూరి గిరిబాబు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ స్వామి బాబు, అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి కంభం చిన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి సరోజ మరియు ముఖ్య అతిథిగా ఏఐటి యుసి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్, అన్ని జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు అవసరమైన కొండ పోరంబోకు

బీడు భూములను కాపాడాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-దువ్వూరు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి పక్షాన జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బెంగళూరు విజయవాడ ఆరు లైన్ల రోడ్డు సంబంధించి కాంట్రాక్టర్ మెగా కంపెనీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వీరపునాయుని పల్లె మండలం ఇందుకూరు కొత్తపల్లి గ్రామ పొలాల యందు ఏళ్లుగా ప్రజల పశువులను, జీవాలను మేపుకునే కొండ పోరంబోకు భూముల్లో ఎలాంటి మైనింగ్ అనుమతులు తీసుకోకుండా గ్రావెల్ తరలించడాని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది వన్యప్రాణాలకు నిలయమైన కొండ పోరంబోకు ప్రదేశాన్ని పూర్తిగా పెద్దపెద్ద యంత్రాలతో మట్టి తరలించడం అక్కడున్న జీవరాసులకు, మరియు పరిసర ప్రాంత ప్రజలకు వారి జీవనాధారమైన పాడి పశువులు, గొర్రెలు మేకలు, తదితర వాటిని మేపుకునేందుకు, వర్షాకాలంలో జీవాలను నిలువరిం చుకునేందుకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ దిశగా మెగా కంపెనీపై చర్యలు తీసుకోవాలని రోడ్డు నిర్మాణానికి అవసరమైన గ్రావెల్ కోసం మైనింగ్ నుండి అనుమతులు పొంది ప్రభుత్వానికి రాయితీ చెల్లించి అప్పుడు మాత్రమే గ్రావెల్తోలుకుంటే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది అలా కాకుండా సబ్ కాంట్రాక్టర్లు మేమే మట్టి తోలుకుంటాం ఎలాంటి పర్మిషన్లు అవసరం లేదనే భరోసాతో గ్రావెల్ తోలుకోవడంతో ప్రభుత్వానికి రావలసిన రాబడిని సబ్ కాంట్రాక్టర్లు తమ జేబులు నింపుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకునేందుకు నడుం బిగించాలని కోరుతున్నాం. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవి రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏవోకి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

రాష్ట్రంలోనే వైద్యసేవలలో జిల్లా మొదటిస్థానం

విశాలాంధ్ర-కడప : జిల్లా కలెక్టర్ డాక్టర్.చెరుకూరి శ్రీధర్ సూచనలు, సలహాలతో ప్రతి నెల ప్రగతి నివేదికలో భాగంగా నవంబర్ మాసం నాటికి సంస్థాగత ప్రసవాలు, అంతర్గత రోగులు, బాహ్య రోగులు, ల్యాబ్ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశు సంరక్షణ సేవలు, తాత్కాలిక పద్ధతులలో ఐయుసిడి, ఎన్సీడి, ఆర్బియేస్కె మరియు అభ ఐడిలకు సంబంధించి ప్రజలకు మెరుగైన, సరియైన సమయంలో వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కడప జిల్లా ర్యాంకింగ్‌లో మొదటి స్థానమును దక్కించుకున్నదని ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున కడప జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులందరికి మరియు పారామెడికల్ వైద్య సిబ్బందికి అభినందనలు తెలుపుతూ,ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు సరైన సమయంలో అందించి ప్రగతి స్థానములో ఎప్పుడు ముందంజలో ఉండవలెనని వైద్యాధికారులందరికి తెలియజేసారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం :కడప ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కారం కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని కడప ఎమ్మెల్యే. రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ద్వారకా నగర్ లో ఉన్న క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్'. నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

మినీ అంగన్వాడి కార్యకర్తలకు జీతం పెంపు

విశాలాంధ్ర-మదనపల్లె: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మదనపల్లి పరిధిలో 35 మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారు ఉత్తర్వులు జారీ చేసి నెలకు రూ. 7000జీతం పొందుతున్న మినీ అంగన్వాడి కార్యకర్తలు మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు వలన రూ.11500జీతం అందుకుంటారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. గురువారం మినీ అంగన్వాడీ నుండి మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలకు అప్గ్రేడేషన్ ఉత్తర్వులు, 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్లను అంగన్వాడి కార్యకర్తలకు మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ భాష పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ అంగన్వాడీ కార్యకర్త నుండి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్గ్రేడ్ అయినవారు మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ వై నాగవేణి. ఏ సి డి పి ఓసునీత, సెక్టార్ సూపర్వైజర్లు, బిపిసి, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

రాష్ట్ర స్థాయి కర్ర సాము పోటీల్లో సత్తా హేమ వర్షిత

విశాలాంధ్ర-చెన్నూరు : మండలంలోని శివాలపల్లి గ్రామానికి చెందిన జమకల సుబ్బా రాయుడు, ఈశ్వరమ్మ ద్వితీయ కుమార్తె జమకల హేమ వర్షిత పాఠశాల క్రీడలలో భాగంగా రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచి విజేతగా నిలిచింది.ఇటీవల 13,14న గుంటూరులోని వెనిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయింది.కర్ర సాములో జాతీయస్థాయి పోటీలకు తమ కుమార్తె ఎంపిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందని తల్లితండ్రులు జమకల సుబ్బారాయుడు,ఈశ్వరమ్మ ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమార్తె ఇంత స్థాయికి రావడానికి కారణమైన కేఎస్ కలరి అకాడమీ కోచ్ జయచంద్రకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. చిన్న వయసులోనే కర్ర సాములో ఆసక్తి పెంచుకొని కోచ్ ద్వారా కఠిన సాధనతో ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన తమ కుమార్తె ఢిల్లీలో జనవరి 21 తేదీ నుంచి 24వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తల్లితండ్రులు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మెడికల్ కళాశాలలను పిపిపిలో కొనసాగిస్తే పోరాటం తప్పదు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు హెచ్చరిక

విశాలాంధ్ర-మదనపల్లి : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక అరోగ్యవరం వద్ద ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను గత ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 107,108 జీఓ లను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఈ జీఓలను యధావిదంగా కొనసాగిస్తూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి జీఓ నెంబర్ 590 తీసుకొచ్చారన్నారు. పిపిపి విధానంతో మెడికల్ కళాశాలలు అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు ప్రచారం చేస్తున్నారని,నిజంగా పిపిపి విధానంతో అభివృద్ధి చెందితే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు పిపిపి విధానంలో నడుస్తున్నాయని,డయాలసిస్ కేంద్రాలుగా కిడ్నీ వ్యాపారం ప్రారంభం అయిందన్నారు. కాకినాడ పోర్ట్‌లో మారకద్రవ్యాలు,రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్నారు. స్వయాన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కాకినాడ పోర్టును సీజ్ చేయండి, అక్రమ రవాణాలు జరుగుతున్నాయని చెప్పినప్పటికీ ఈరోజి కూడా పోర్టు పైన ఏ మాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. పిపిపి విధానంతో అవినీతి జరుగుతుందే తప్ప అభివృద్ధి జరగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్‌రాష్ట్రఅధ్యక్షులు వలరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు,సాంబశివ, జ్యోతి చిన్నయ్య, టిఎల్ వెంకటేష్, నియోజకవర్గ కార్యదర్శి మురళి మండల కార్యదర్శులు నరేష్, మోహన్ రెడ్డి,రెడ్డి శేఖర్,మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే బాషా తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు బలోపేతం : డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ రాజ్యలక్ష్మి..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : స్వయం సహాయక సంఘాలు మరింత బలోపేతం కావాలని డిఆర్‌డిఏ పిడి డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. ఎర్రగుంట్ల మండల సమాఖ్యకు విజన్ బిల్డింగ్ టు ట్రైనింగ్ మూడవ రోజు గురువారం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శిక్షణ పొందడం ద్వారా ఆర్థిక జీవనోపాదులను మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, స్థిర జీవనోపాధి, మౌలిక వసతులు, ప్రవర్తనలో మార్పు, ఆస్తుల సృష్టి వీటిలో ప్రాధాన్యత తీసుకోవాల్సిన వాటిపై ఆమె దిశ నిర్దేశం చేశారు. చిన టిఓటీలు వెంకటేశ్వరరావు, బాలస్వామి, ఏపిఎమ్‌లు, సీసీలు, ఎల్‌సిసిలు, అకౌంటెంట్లు అలాగే ఈసీ సభ్యులు, ఏపిఎం జగదీశ్వరి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఆర్థిక భరోసా..

రూ. 18.67 లక్షల విలువైన చెక్కుల పంపిణీ.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలకు అండగా నిలుస్తూ, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడంలో. తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి అన్నారు. గురువారం కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ కారణాలతో ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 40 మంది లబ్ధిదారులకు గాను రూ. 18,67,829 (పద్దెనిమిది లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది) విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు.ఆపదలో ఉన్నవారికి ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

జనవరి 7, 8 తేదీలలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 5వ జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రజారోగ్యంలో నిరంతరం శ్రమిస్తూ పారిశుద్ధ్య సేవలు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు స్వాతంత్ర గణతంత్ర తదితర వేడుకల్లో పాలక ప్రభుత్వాలు అవార్డులు ప్రధానం చేస్తున్నారే తప్ప వీరి జీవన ప్రమాణాల పెరుగుదలకు ఏమా త్రం శ్రద్ధ చూపడం లేదనీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుబ్బరాయుడు ఆరోపించారు. గురువారం స్థానిక కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 5వ జిల్లా మహాసభలు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుబ్బరాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు జి వేణు గోపాల్ మాట్లాడుతూ వరదలు తుఫాన్లు ఏ ప్రాంతంలో వచ్చిన మున్సిపల్ కార్మికులను ప్రాంతాలకు తరలించి సత్వర సేవలు అందించాలనే పాలక ప్రభుత్వాలకు కార్మికుల సంక్షేమము కనీస వేతనాలు అమలులో అనాదిగా ఆనవాయితీ వస్తున్న రిటైర్మెంట్ అయినా మరణించిన వారి కుటుంబ సభ్యులకు పనులు ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తున్నదన్నారు. మున్సిపల్ కార్మికులకు 12 పిఆర్సి ప్రకటించి ధరలకు అనుగుణంగా జీత భత్యాలు పెంచుతామని ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీలు గాలికి వదిలేసిందని ఆరోపించారు. సంక్షేమ పథకాలు వర్తింపులో పర్మినెంట్ కార్మికుల డీఏలు రిటైర్మెంట్ కార్మికుల గ్రాడ్యుటీ చెల్లింపులో సరెండర్ లీవ్ లు ఎన్కాష్మెంట్ విడుదలలో బాధ్యతలు లేకుండా వ్యవహరిస్తున్న తీరు నెలకొన్నది అన్నారు. డైలీ వేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ విధానంలోకి మార్చి పని భద్రత కల్పించి తదితర సమస్యల పైన మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదికగా నిర్ణయాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తారక రామారావు రాజశేఖర్ యాకోబ్ సఫా సునీల్ పీరయ్య పాల్గొన్నారు.

బాలలపై లైంగిక దాడి నివారణపై మండల స్థాయి శిక్షణ

విశాలాంధ్ర - గోపవరం : బాలలపై పెరుగుతున్న లైంగిక దాడి ఘటనలను అరికట్టేందుకు, వివిధ శాఖల ఫ్రంట్‌లైన్ వర్కర్లకు అవగాహన కల్పించేందుకు తోట్టి గారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రాలు గాంధీనగర్ కోటవీధి సురేంద్ర నగర్ పరిధిలోని ఫ్రంట్ లైన్ వర్కర్స్ కు మండల స్థాయి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం స్థానిక ఎన్జీవో హెూం లో నిర్వహించారు. బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్ కుమార్ మండల విద్యాధికారిని అత్యధికారి చెన్నయ్య మల్లికా మండల అభివృద్ధి అధికారి శర్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, సోషల్ వర్కర్ పి. భాస్కర్, సైకాలజిస్ట్ కె. శిల్పా వివిధ అంశాలపై వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్వైజర్ వి.శివరాం రెడ్డి,కే వెంకటమ్మ శ్రీరాములయ్య హెల్త్ అసిస్టెంట్ గ్రామస్థాయి లోని ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్య, పోలీస్, ఐసీడ్స్, సివిల్ సొసైటీ సంస్థలు పాల్గొన్నారు పాల్గొనిన సిబ్బందికి బాలల రక్షణపై సమాచార పత్రాలు, పుస్తకాలు పంపిణీ చేశారు.

సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌కు వైవీయూ విద్యార్థులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై లో ఈ నెల 19 నుంచి 23 తేదీ వరకు హిందూస్తాన్ యూనివర్సిటీ లో జ 39 వ ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యార్థులు, టీమ్ మేనేజర్లు బృందం గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కల్చరల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయభారతి మాట్లాడుతూ లలితకళ విభాగం విద్యార్థులు ధనంజయ (పెయింటింగ్) , గణేష్ (శిల్పం), పునీత్ (రంగోలి), అరవింద్ (కార్టూన్) దేవదాస్ (పోస్టర్ పెయింటింగ్), విజయ్ (కోలేజ్) రంగం లలో 40 విశ్వవిద్యాలయం విద్యార్థుల తో పోటీ పడనున్నారని తెలిపారు. టీమ్ మేనేజర్ లు గా లలిత కళా విభాగం అధ్యాపకులు చదలవాడ వెంకటేష్, బి. ఈరప్ప లు వ్యవహరిస్తున్నారని వివరించారు. ఈ సందర్భం గా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ , కల్చరల్ సెల్ సభ్యుడు , లలిత కళా విభాగం అధిపతి డాక్టర్ . కోట మృత్యుంజయ రావు యువజనోత్సవాలలో పాల్గొనే విద్యార్థులను అభినందించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.